కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 08 జూలై 2026

## పోటీతత్వంతోనే ప్రతిభకు గుర్తింపు

### ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కొండూరు శ్రీనివాసరాజు



**రాయచోటి, జూలై 7, ప్రభాతవార్త :** పోటీతత్వంతోనే ప్రతిభకు గుర్తింపు అని టెట్ అభ్యర్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ కొండూరు శ్రీనివాసరాజు అన్నారు.ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు పోటీతత్వంతో చదివినప్పుడే వారి ప్రతిభకు గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.మంగళవారం సాయంత్రం రాయచోటి పట్టణంలో ఆంధ్రప్రదేశ్ సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్ రూపొందించిన టెట్ స్టడీ మెటీరియల్‌ను ఐడియల్ మైనారిటీ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మైనారిటీ టెట్ అభ్యర్థులకు ఉచితంగా పంపిణీ చేశారు.టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగాలకు ప్రాథమిక అర్హత పరీక్ష అని తెలిపారు. సరైన ప్రణాళిక, సమయపాలన, క్రమబద్ధమైన అధ్యయనం, నిరంతర సాధనతో పరీక్షకు సిద్ధమైతే మంచి ఫలితాలు సాధించవచ్చని అభ్యర్థులకు సూచించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డైట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ:ఉర్దూ మాధ్యమ విద్యార్థుల కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచితంగా టెట్ స్టడీ ..మిగతా 2పేజీలో

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

### టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు




**రాజంపేట, జూలై 7 ప్రభాతవార్త :** అనారోగ్య సమస్యలతో బాధపడే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆరోగ్యశ్రీ రాకుంటే ప్రత్యామ్నాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి వరం లాంటిదని టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అయినా పార్టీ పేపర్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించడంలో సీఎంఆర్‌ఎఫ్ కీలకమని,ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ఈ నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఈ మేరకువివిధ కారణాలతో ఇబ్బందులు పడుతున్న లబ్ధిదారులకు మంజూరైన 21,40,211 లక్షల మొత్తం కు 28మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేశారు. అంతకుముందు లబ్ధిదారులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆర్థిక సహాయం పట్ల చంద్రబాబుకి, నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుకు కృతజ్ఞతలు ..మిగతా 2పేజీలో

## స్థానిక ఎన్నికల

# విజయమే లక్ష్యం

**దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తా**
**ఉపాధ్యాయుల టెట్ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్తామని హామీ**
**ప్రజా సమస్యలపై పోరాటానికి సిద్ధం**
**ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తా**
**మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి**





**పులివెందుల, జూలై 7, ప్రభాత వార్త :** స్థానిక ఎన్నికల విజయమే లక్ష్యం ప్రతి కార్యకర్త పని చేయాలని దివ్యాంగుల సమస్యలను పరిష్కరిస్తా అని ప్రభుత్వ ఉపాధ్యాయుల టెట్ సమస్యను కేంద్రం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చేస్తానని ప్రజా సమస్యలపై పోరాటానికి మన పార్టీ సిద్ధంగా ఉంటుంది అని మన ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తా అని మాజీ ముఖ్య మంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ సీఎం పులివెందుల నియోజవర్గం లో రెండు రోజుల పర్యటన భాగంగా మంగళవారం భాకరాపురం క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యక ర్తలు, యువత, ప్రజలు తరలివచ్చి ఆయనను కలిశారు. ప్రజల నుం చి వినతిపత్రాలు స్వీకరించిన ఆయన, వారి సమస్యలను ఓర్పుగా విని స్పందించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యం గా ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని, పార్టీ కోసం కష్టప డిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, న్యాయం చేస్తానని వైఎస్ జగన్ అన్నారు. దివ్యాంగులు సహా అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే దిశగా పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.బెంగళూరు నుంచి హెలికాప్టర్‌లో పులివెందులకు చేరుకున్న ఆయనకు కడప పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ కార్యాలయం వద్దకు చేరుకున్న వైఎస్ జగన్ ప్రతి ఒక్కరిని ఆప్యా యంగా పలకరిస్తూ వారి యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు. ప్రజాదర్బార్‌లో పలువురు సంక్షేమ పథకాలు అందడం లేదని, కొత్త పెన్షన్లు మంజూరు కావడం లేదని, పేదలకు వైద్య సేవలు అందుబాటులో లేకపోవడంతో కార్పొ రేట్ ఆస్పత్రుల్లో చికిత్స భారంగా మారిందని, రైతులకు గిట్టుబాటు ధరలు లభించడం లేదని ఫిర్యాదు చేశారు. అధికార పార్టీ నాయకుల దౌర్జన్యాలు, స్థానిక సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా స్పందించిన వైఎస్ జగన్, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం బాధ్యత వహించాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ తరఫున న్యాయపోరా టం చేస్తామని చెప్పారు. అవసరమైతే ప్రజా ఉద్యమా లకు కూడా వెనుకాడబోమని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు ఎవరూ నిరుత్సాహపడ కుండా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచిం చారు.తనను కలిసిన దివ్యాంగులకు ప్రభుత్వం వచ్చిన వెంటనే సమస్యలను పరిష్కరించేం దుకు ప్రత్యేక కార్యాచరణ చేపడుతానని హామీ ఇచ్చారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు వైఎస్ జగన్‌ను కలిసి, బీఈడీ పూర్తి చేసి ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులను 25 సంవత్సరాల తర్వాత మళ్లీ టెట్ పరీక్ష రాయాలని చెప్పడం అన్యాయమని వినతిపత్రం సమర్పించారు. దీనిపై స్పందించిన ఆయన, సమస్య పరిష్కారం కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలు కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధన్ దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. జగన్ కలిసేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద ఎత్తున వైకాపా నాయకుల అభిమానులు తరలివచ్చి ఆయనను కలిసి వారి సమస్యలను తెలుపుకు న్నారు.

**నేడు ఇడుపులపాయకు జగన్**

పులివెందు నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి రెండు రోజుల పర్యటన భాగంగా రెండో రోజు బుధవారం ఉదయం వైఎస్ జగన్ పులివెందుల నుంచి బయలుదేరి ఇడుపులపా యలోని దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ ఘాట్‌ను సందర్శించి వైయస్సార్ 77వ జయంతి సందర్భంగా నివాళులర్పించ నున్నారు. అక్కడ ఉన్న చర్చి నందు కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో కూడా పాల్గొననున్నారు. అనంతరం హెలికాప్టర్ ద్వారా బెంగళూరుకు బయలుదేరనున్నారు.

## పంటల ఎంపికలో రైతులు

# ప్రభుత్వ సూచనలు పాటించండి

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి




**ప్రొద్దుటూరు, జూలై 7. ప్రభాతవార్త :** ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందువల్ల పంటల ఎంపికలో రైతులు రాష్ట్ర ప్రభుత్వ సూచనలు పాటించి జాగ్రత్త గా వ్యవహరిస్తే నష్టపోయే పరిస్థితి ఉండదని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజు రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని పంటల ఎంపికలో ప్రభుత్వ సూచనలు పాటించి జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితులు మారాయని, ఇప్పటి వరకు ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదని తెలిపారు. కృష్ణ తుంగభద్ర నదీ పరివాహక ప్రాంతాలలో కర్ణాటక మహారాష్ట్ర ఇంతవరకు రావలసిన వర్షపాతం లేదని ప్రధాన ప్రాజెక్టుల్లోకి కూడా తగినంత నీరు చేరలేదని, శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండితేనే ఒక పంటకు సరిపడా సాగునీరు అందే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు నీటి అవసరం తక్కువగా ఉండే వర్షాధార పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని, వాతావరణం, నీటి లభ్యతను అంచనా వేసుకుని సాగు నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి అధికార ప్రతినిధి ఘంటశాల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, మాజీ శివాలయం పాలకమండలి సభ్యులు పల్లా శంకర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కలికిరివాండ్లపల్లి వద్ద అనుమానాస్పద మృతి



**పీలేరు జూలై 7 ప్రభాతవార్త:** కె.వి.పల్లి మండలం కలికిరి వాండ్లపల్లి సమీపంలో మంగళవారం ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. మృతుడు లక్కిరెడ్డిపల్లికి చెందిన ఓ.హరినాథ్ బాబు (38)గా పోలీసులు గుర్తించారు.స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న కె.వి.పల్లి పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరి శీలించారు. అనంతరం మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం పీలేరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతికి గల కారణాలపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేపట్టినట్లు తెలిసింది. ఈ ఘటనపై అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు కె.వి.పల్లి ఎస్సై బి. వెంకట శివకుమార్ తెలిపారు. పోస్టుమార్టం నివేదిక వచ్చిన అనంతరం మృతికి గల అసలు కారణాలు వెల్లడయ్యే అవకాశం ఉందన్నారు. పోలీసులు ..మిగతా 2పేజీలో



వార్త 4వ పేజీలో

## నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేయాలి - అధికారులకు కలెక్టర్ఆదేశం

## అమృతనగర్‌లో బీఎల్‌ఓలకు చిక్కులు



వార్త 3వ పేజీలో




## ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు నియోజకవర్గంలో విస్తృత పర్యటన

### అంగన్వాడీ కేంద్రాలు గురుకుల పాఠశాలలో పోషకాహారం పై విచారణ



**పీలేరు, జూలై 7, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి గంజి మాల మంగళవారం జిల్లా అధికారులతో కలిసి పీలేరు నియోజకవర్గంలోని వాల్మీకిపురం, కలికిరి, పీలేరు మండలాల్లో విస్తృతంగా పర్యటించి ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గురుకుల పాఠశాలల్లో అందిస్తున్న పోషకాహారం, పరిశుభ్రత, విద్యార్థుల సంక్షేమంపై సమగ్రంగా తనిఖీలు నిర్వహించారు. పర్యటన సందర్భంగా పలు చోట్ల సిబ్బంది నిరక్ష్య వైఖరి బయటపడగా, సంబంధిత అధికారులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముందుగా వాల్మీకిపురం మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన దేవి గంజి మాల, రెండు కేంద్రాల్లో తీవ్ర నిరక్ష్యం చోటుచేసుకున్నట్లు గుర్తించారు. ఉదయం 10.40 గంటలు దాటినా చిన్నారులకు పోషకాహారం అందించకపోవడం ఆమె ఆగ్రహానికి కారణమైంది. అంతేకాకుండా కేంద్రాల్లో




## 2 కేజీలు గంజాయి, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం: ఒకరు అరెస్టు



వార్త 2వ పేజీలో



## ప్రజా సమస్యలపై మండల స్థాయి అధికారుల సమీక్ష



గాలివీడు, జూలై 7, ప్రభాతవార్త.

అరవీడు గ్రామపంచాయతీ పరిధిలో ఎదురవుతున్న పలు ప్రజా సమస్యల పరిష్కారానికి గాలివీడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో మంగళవారం మండల స్థాయి అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బందితో కలిసి ఒక సమగ్ర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో స్వర్ణ గ్రామం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, మరియు ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో సుదీర్ఘకాలంగా ఉన్న పలు సమస్యలపై అధికారులు గ్రామస్తులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపారు.

**త్రాగునీటి సమస్య:** గ్రామంలోని కొన్ని ప్రాంతాల్లో ఉన్న నీటి ఎద్దడిని నివారించేందుకు తగిన చర్యలు చేపట్టడం.

**వీధి దీపాల మరమ్మత్తులు:** వెలగని వీధి దీపాలను గుర్తించి, వాటికి తక్షణమే మరమ్మత్తులు చేయడం.

**పారిశుద్ధ్య నిర్వహణ:** మురుగు కాలువల శుభ్రత, బ్లీచింగ్ చల్లడం మరియు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడం.

**హౌసింగ్ !! ఉపాధి హామీ:** ఇళ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించడం, అలాగే అర్హులైన వారందరికీ విబిజి రామ్ జి పథకం కింద కొత్త జాబ్ కార్డులను మంజూరు చేయడం. ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ, గ్రామస్తులు తమ దృష్టికి తెచ్చిన సమస్యలన్నింటినీ నిశితంగా పరిశీలించామని చెప్పారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గుర్తించిన సమస్యలన్నింటినీ ఒక వారం రోజులలోగా పూర్తిగా పరిష్కరిస్తామని గ్రామస్తులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయం



గాలివీడు జూలై 7: ప్రభాతవార్త :

గ్రామీణ ప్రాంత రైతు సంక్షేమానికే ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని మాజీ సర్పంచ్ పార్థ సారథి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పూలకుంట రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులు వినోద్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకోసం ఎరువులు విత్తనపు కా యలు వ్యవసాయ పరికరాలు రైతు సేవా కేంద్రాల ద్వారా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగన్న టిడిపి నాయకులు నాగేశ్వర రావు కొండారెడ్డి యువగళం వాలంటీర్ సాయి ప్రసాద్ రెడ్డి యూత్ బాలాజీ డీలర్ గోపాలయ్య రైతులు తదితురులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె మోడల్ స్కూల్ పీఎంశ్రీతో మరింత అభివృద్ధి

ఏఎమ్ఓ టి.నాదిర్ష



తంబళ్లపల్లె, జూలై 7, ప్రభాతవార్త ః

తంబళ్లపల్లె మోడల్ స్కూల్ విద్యతోపాటు అన్ని రంగాలలో అభివృద్ధి వైపు దూసుకుపోతుందని ఇందులో పీఎంశ్రీ తో రెట్టింపు అభివృద్ధి సాధించడం ఖాయమని ఏఎం ఓటి నాదిర్ష కొనియాడారు. మంగళవారం ఆయన మోడల్ స్కూల్స్ సందర్శించి పాఠశాలలో 21 అంశాల పై పర్యవేక్షించారు. ఇందులో ప్రధానంగా ఆటలు, అన్ని రకాల ల్యాబ్‌లు, స్కూల్ గ్రౌండ్, ఆర్వో ప్లాంట్, ఎండిఎం, ఫిజిక్స్ ల్యాబ్, కెమిస్ట్రీ ల్యాబ్, బయాలజీ ల్యాబ్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ స్కూల్ భవిష్యత్తులో అన్ని రంగాలలో ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ఎంఈఓ నాగ సుబ్బరాయుడు, ప్రిన్సిపల్ హేమంత్ కుమార్, మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ చట్టబద్దత కల్పించాలి

మదనపల్లెలో శాంతియుత ర్యాలీనీ విజయవంతం చేయాలి



కురబలకోట, జులై 7 ప్రభాతవార్త.

వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ పై పునరుద్ధరణ చేసి చట్టబద్ధత కల్పించాలని అలాగే మదనపల్లె ఎన్టీఆర్ సర్కిల్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు జులై 13 వ తేదీన జరుగు శాంతియుత ర్యాలీకి వాల్మీకి నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర వి.ఆర్.ఎస్.ఎస్ అధ్యక్షుడు పోదల నరసింహులు పిలుపునిచ్చారు. శాంతియుత ర్యాలీ పై మంగళవారం కురబలకోట ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్టీ రిజర్వేషన్ పునరుద్దరణ కోసం వాల్మీకులు దశాబ్దాలుగా పోరాటం చేస్తుందన్నారు. వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష ్యం చేస్తున్నాయని విమర్శించారు. ఎస్టీ రిజర్వేషన్ లేని సమయంలో వాల్మీకులు ఉద్యోగాలు సాధించారని గుర్తుచేశారు. ఎస్టి రిజర్వేషన్ పునరుద్ధరణను చేయడకపోవడంతో వాల్మీకులు వెనుకబాటుకు గురయ్యారని, మళ్లీ ఎస్.టి రిజర్వేషన్ పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వాల్మీకి నాయకులు రామ్మూర్తి, ఉలికి మల్లికార్జున, రాజేష్, నరసింహులు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ డబ్ల్యూపిసి షెడ్‌లను ఆకస్మిక తనిఖీ చేసిన డిపివో రాధమ్మ



రామసముద్రం, జులై 7, ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లా డీపీవో రాధమ్మ మండలంలోని పెద్దకురప్పల్లె, కాప్పల్లె గ్రామపంచాయతీలలోని ఎస్ డబ్ల్యూ పిసి షెడ్‌లను మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన డిపివో రాధమ్మ ఇంటింటి చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా కాప్పల్లి పెద్దకురప్పల్లె ఆర్ నడింపల్లి గ్రామ పంచాయతీ లలో హరిత రాయబారులతో కలిసి తడి చెత్త, పొడి చెత్తను ప్రతి ఇంటి నుంచి సేకరించి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్‌కి తరలించాలని సూచనలు ఇస్తూ తడి చెత్త ద్వారా వర్మీ కంపోస్ట్‌ను తయారు చేయుటకు వానపాములను వదిలి వర్మీ కంపోస్ట్ ను రైతులకు విక్రయించి పంచాయతీ ఆదాయం పెంచుకోవాలని పంచాయతీ పీడీఓలకు తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. ఆమె సిబ్బంది తో మాట్లాడుతూ పీడీఓ లు ప్రతి రోజు డోర్ టూ డోర్ తడి చెత్త, పొడి చెత్తను ప్రతి ఇంటి నుండి సేకరించి ఎస్ డబ్ల్యూ పి సి షెడ్ కు తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని, తడి చెత్త, పొడి చెత్త ప్రతి ఇంటి నుండి సేకరించినపుడు నోటెకమ్ ఫోటో తీసి పీడీఓ లు కూడా ఫోటో నందు ఉండా లని, అలాగే ప్రతి ఇంటి ఓనర్ లకు ఐ వి ఆర్ ఎస్ కాల్స్ వస్తాయి, ఆ కాల్స్ వచ్చినపుడు మీ ఇంటి నుండి తడి చెత్త, పొడి చెత్త హరితరాయబారులు ప్రతి రోజు సేకరిస్తున్నారా అని అడిగినపుడు 1నొక్కాలని పీడీఓ లు ఇంటి యజమానులకు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల ఎంపీడీఓ లతీఫ్‌ఖాన్ డిప్యూటీ ఎంపీడీఓ కృష్ణవేణి పంచాయతీ కార్యదర్సులు రెడ్డెమ్మ, సాకమ్మ, సుబ్బారెడ్డి మరియు హరిత రాయబారులు ప్రజలు పాల్గొన్నారు.

### బోర్ మోటార్ కేబుల్ చోరీ పై రైతులు అప్రమత్తంగా ఉండండి సీఐ రవినాయక్



రామసముద్రం జులై 7 ప్రభాతవార్త:

రామసముద్రం మండల పోలీస్ స్టేషన్ ను సీఐ రవినాయక్ మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు, పాత కేసులను రికార్డ్ లను పరిశీలించారు, సీఐ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో రైతుల పొలాలు వద్ద బోర్ మోటార్ల కేబుల్ వైర్లు చోరీ అవ్వడం జరిగిందని మాదృష్టికి వచ్చిందని వాటిపై మా పోలీస్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ద తీసుకొని నిందితులను పట్టుకొని శిక్షి ంచడం జరుగుతుందని, గ్రామాల్లో అపరిచితులు అనుమానం తిరుగుతుంటే మాకు తెలియపరచండి మా సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, చిన్న చిన్న భూసమస్య లకు గొడవలు పడకండి ఏ భూసమస్యలు రెవిన్యూ సిబ్బందికి తెలియపరచండని గొడవలు పడి పోలీస్ స్టేషన్ కు, కోర్ట్ కి తిరిగి జీవితాలు నాశనం చేసుకోకండని అన్నారు, ఏవైనా సమస్యలు ఉంటే పోలీస్ లకు తెలియపరచాలన్నారు, ఈ సమావేశంలో సీఐ రవినాయక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నెట్టిబండ కాలనీలో 50 శాతం సర్ పూర్తి

నల్లారి ఆదేశాలతో లక్ష్మీకర ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం



పీలేరు జూలై 7 ప్రభాతవార్త:

పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు పీలేరు మండలం యర్రగుంట్లపల్లి గ్రామం నెట్టిబండ కాలనీలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని మంగళవారం టిడిపి మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మీ ్మకర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ ్మకర మాట్లాడుతూ నెట్టిబండ కాలనీలో సర్ ప్రక్రియ 50 శాతం పూర్తయింది. మిగి లిన వాటిని గడువులోపు 100 శాతం పూర్తి చేస్తామని తెలిపారు. చనిపోయిన వారి ఓట్లను తొలగించి, అర్హులైన కొత్తవారికి ఓట్ల నమోదు చేస్తున్నాం. ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో ఒకసారి సరిచూసు కోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దినచంద్రారెడ్డి, ప్రభాకర్ రాజు రెడ్డి, శేఖర్, బిఎల్ఓ లు బిఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

మొదటి పేజీ తరువాయి

తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సుబ్బ నరసయ్య నాయుడు, వైస్ చైర్మన్ చెంగల్ రాయుడు, పట్టణ అధ్యక్షులు దగ్గుబాటి సుబ్రహ్మణ్యం నాయుడు, సొసైటీ చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల అధ్యక్షులు రవికుమార్ నాయుడు, పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి ఎస్కె కరీమ్, మాజీ రాష్ట్ర కార్యదర్శి ఇడుమడుగుల కుమార్, ప్రముఖ డాక్టర్ నవీన్ కుమార్, మండల క్లస్టర్ ఇంచార్జ్ దగ్గుబాటి వెంకటేశ్వర్లు నాయుడు, సీతారాంపురం సర్పంచ్ ధరూరు చైతన్య నాయుడు ,ఎస్సీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి మంద శ్రీనివాసులు, లబ్ధిదారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పోటీతత్వంతోనే ప్రతిభకు గుర్తింపు

మొదటి పేజీ తరువాయి

మెటీరియల్ అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. టెట్‌కు హాజరయ్యే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత ఐదు సంవత్సరాల టెట్ ప్రశ్నాపత్రాలను తప్పనిసరిగా సాధన చేయడం ద్వారా ప్రశ్నల సరళిని అర్థం చేసుకుని పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబరచవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐడియల్ మైనారిటీ ఎడ్యుకేషనల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ చైర్మన్ ఖాదరవల్లి, సీనియర్ లెక్చరర్ ఇలియాస్, అసదుల్లా బాషా, సమీఉల్లా, షఫీ, సునీర్‌తో పాటు పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ విక్రయ కేసులో నలుగురు అరెస్ట్

లక్కిరెడ్డిపల్లె జూలై 07 ప్రభాత వార్త

లక్కిరెడ్డిపల్లె సర్కిల్ పరిధిలోని చిత్తూరు. కడప జాతీయరహదారిపై మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా రామాపురం ఎస్ఐ. లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజునాయకే రామాపురం మండల పరిధి బండపల్లె పంచాయితీ గ్రీన్ పార్కు వద్ద జాతీయ రహదారిపై కారులో గంజాయిని విక్రయిస్తుండగా కమలాకర్రెడ్డిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి రెండు కేజీలు గంజాయిని, రెండు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు డీఎస్పీ కృష్ణమోహన్ లక్కిరెడ్డిపల్లె సర్కిల్ కార్యాలయంలో విలేకర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను వెల్లడించారు ఈ సదర్భంగా అయన్నా మాట్లాడుతూ గాలివీడు మండలానికి చెందిన కమలాకర్రెడ్డి బిటెక్ పూర్తి చేసుకొని మత్తు పదార్థాలకు బానిసై స్నేహితులతో కలిసి విశాఖపట్నం నుంచి గంజాయిని తీసుకొచ్చి రాయచోటి, బెంగళూరు ప్రాంతాలలో విక్రయించేవారని తెలిపారు. అంతేకాకుండా మంత్రి మండిపల్లి రాంప్రసాదొడ్డి కుటుంబ సభ్యులపై ఆరోపణ చేవారని తెలిపారు. అంతేకాకుండా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కుటుంబ సభ్యులపై అసభ్య ప్రకటనలు చేస్తూ గతంలో కేసు నమోదు అయిందని ఆయన తెలియజేశారు. తల్లిదం డ్రులకు తెలియజేయడం ఏమంటే తమ పిల్లల భవిష్యత్తును కాపాడుకోవాల్సి న బాధ్యత ఎంతైనా ఉందని, పిల్లలపై దృష్టి పెట్టాలని ఆయన హితోపదేశం చేశారు. నిందితుడిని రిమాండ్కు పంపిం చి, మిగిత నిందితులను త్వరలో అదుపులోకి తీసుకొని అరెస్టు చేస్తామని డీఎస్పీ తెలియజేశారు. అనంతరం ఈ కేసులో పాల్గొన్న ఇద్దరు పోలీసుల కానిస్టేబుల్లకు రివార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లె ఎస్ఐ గొల్కొడం శోభ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కలికిరివాండ్లపల్లి వద్ద అనుమానాస్పద మృతి

మొదటి పేజీ తరువాయి

కుటుంబ సభ్యులు, బంధువులు మరియు స్థానికుల నుంచి వివరాలు సేకరిస్తూ దర్యాప్తును కొనసాగిస్తున్నారు. ఈ ఘటనతో కలికిరి వాండ్లపల్లి పరిసర ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి..

## ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు నియోజకవర్గంలో విస్తృత పర్యటన

మొదటి పేజీ తరువాయి



గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ) ఆహార ప్యాకెట్లు ఉండటాన్ని గుర్తించి సిబ్బందిని నిలదీశారు. దీనిపై సిబ్బంది పొంతనలేని సమాధానాలు చెప్పడంతో ఆమె తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారుల ఆరోగ్యంతో నిరక్ష ్యంగా వ్యవహరించడం ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాలను సందర్శించిన ఆమె, అక్కడ కూడా సిబ్బంది పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో కనిపించిన లోపాలపై వివరణ కోరగా, "కొత్త స్టాఫ్ కావడంతో సమస్యలు ఎదురయ్యాయి" అని అధికారులు సమాధానం ఇవ్వడంతో ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. "స్కూల్ కొత్తదై ఉండొచ్చు, కానీ పనికి కొత్త కాదు కదా. బాధ్యతతో విధులు నిర్వర్తించాలి" అంటూ అధికారులను హెచ్చరించారు. ఈ నిరక్ష ్యంపై జిల్లా జాయింట్ కలెక్టర్‌కు నివేదిక అందజేసి సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకునేలా సిఫార్సు చేస్తామని తెలిపారు. తదుపరి కలికిరి మండలంలోని మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను సందర్శించిన ఫుడ్ కమిషన్ సభ్యురాలు, స్టోర్‌రూమ్, కిచెన్, డైనింగ్ హాల్‌ను క్షుణ్ణంగా పరిశీలిం చారు. విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. స్టోర్‌రూమ్‌లో పాడైపోయిన క్యారెట్ నిల్వ ఉంచడాన్ని గుర్తించి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే రాగి పిండిని బహిరంగంగా కొనుగోలు చేయడం వల్ల పురుగులు పడే అవకాశం ఉంటుం దని, ఇకపై తప్పనిసరిగా సీల్ చేసిన ప్యాకెట్లలో మాత్రమే కొనుగోలు చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పరిశీలన అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి భోజనం చేసి, అందిస్తున్న ఆహారం నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, హాస్టల్ వసతి, భోజనం, తాగునీరు, పరిశుభ్రత, విద్యా సౌకర్యాలు తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు ఉన్నా భయపడకుండా నేరుగా అధికారులకు లేదా ఫుడ్ కమిషన్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వారి సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష ్యమని, విద్యార్థుల ఆరోగ్యంతో రాజీ పడే పరిస్థితి ఉండబోదని స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ఫుడ్ కమిషన్ సభ్యురాలు దేవి గంజి మాలతో పాటు ఐసీడీఎస్ అధికారి హైమావతి, మదనపల్లి డివిజన్ ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రవికుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి తేజస్విని, జిల్లా గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ సుమతి, మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వై. సోమశేఖర్, సూపరింటెండెంట్ మనోహర్ నాయుడు తదితర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం రిజిస్ట్రేషన్ శాఖను ప్రైవేటీకరణ జీవోను ఉపసంహరించుకోవాలి



వాల్మీకిపురం, జులై 7 ప్రభాతవార్త:

రిజిస్ట్రేషన్ శాఖను ప్రవేటీకరణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన జీవోఎంఎస్ నెంబరు: 396ను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ సబ్ రిజిస్ట్రార్ పరిధిలోని దస్తావేజులేఖర్లు, స్టాంపువెండర్లు మంగళవారం ప్లకార్డులను చేతపట్టి కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసనలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజిస్ట్రేషన్శాఖను ప్రవేటీకరణ వలన దస్తావేజు లేఖర్లు, వారి సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు జీవనోపాధిని కోల్పోవాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే జారీ చేసిన జీవోను వెనక్కి తీసుకుని తమకు ప్రభుత్వం న్యాయం చేయాలని వారు ప్లక్కార్డులు పట్టుకుని నినదించారు. అనంతరం వారు స్థానిక సబ్రిజిస్ట్రార్ స్వరూప్ కుమార్ కు వినతిపత్రం అందించిన అనంతరం. లేఖర్లు మాట్లాడుతూ చట్టబద్ధతలేని ప్రవేటు సంస్థలపరం చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తమ పొట్టకొట్టటమేని వారు వాపోయారు. ఈసందర్భంగా సబజిస్ట్రార్ మాట్లాడుతూ మీ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికితీసుకుపోయి మీ సమస్యలను విన్నవిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేఖర్లు, వెండర్లు మహమ్మద్ అలీ, నరసింహారావు, సూర్యనారాయణ, సర్దార్ అలీ, నరసింహులు, రాజేష్ బాలాజీ, శ్రీకాంత్, రెడ్డిశేఖర్, చంద్రశేఖర్, శేఖర్ నాయుడు, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోసువారిపల్లెలో చస్తే ఆరడుగుల స్థలము కరువే

దళితుల పరిస్థితి దారుణం



తంబళ్లపల్లె జూలై 7 ప్రభాతవార్త ః

తంబళ్లపల్లి మండలం కోసువారిపల్లెలో స్మశాన వాటిక లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై స్థానిక టిడిపి నాయకులు రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆరోపణలు ఉన్నాయి. మంగళవారం కోసువారిపల్లెలో దళితుడు మృతి చెందడంతో మృతదేహం ఖననానికి స్థలం లేక తవ్విన గుంతల్లోనే తవ్వక తప్పడం లేదు. ఈ సమస్య పరిష్కారానికి గతంలో కోసువారిపల్లె టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బేరి శ్రీనివాసులు, టిడిపి కూటమి నాయకులు గత వైకాపా ప్రభుత్వం జగనన్న కాలనీ పేరుతో ఇండ్ల నిర్మాణాలకు పనికిరాని (చౌడు, ఊటు భూమి) స్థలాన్ని కొని లబ్ధిదారులు నిర్మాణాలకు ఒప్పుకోకపోవడంతో నిరుపయోగంగా వదిలేశారు. ఆ స్థలాన్ని స్మశాన వాటికకు కేటాయిస్తే స్థానిక ప్రజలకు దశాబ్దాలుగా స్మశాన వాటిక లేక ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్య తీరుతుందని జిల్లా మంత్రితోపాటు పలువురు నాయకులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదు. కోసువారిపల్లె లో సుమారు 500 కుటుంబాలు తోపాటు దళిత గిరిజనులకు స్మశాన వాటిక లేక పోవడం విచారకరం. ఇప్పటికైనా రెవిన్యూ అధికారులు వెంటనే స్పందించి కోసువారిపల్లెలో స్మశాన వాటిక ఏర్పాటుకు సహకరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## అన్నమయ్య జిల్లా సీసీఎస్ సీఐ ఎం. చంద్రశేఖర్‌కు డీఎస్పీగా పదోన్నతి



మదనపల్లె క్రైం, జూలై 7 ప్రభాతవార్త.

అన్నమయ్య జిల్లా మదనపల్లి క్రైమ్ కంట్రోల్ స్క్వాడ్ (సీసీఎస్) సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఎం. చంద్రశేఖర్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా పదోన్నతి పొందారు. 1995 బ్యాచ్‌కు చెందిన ఎం. చంద్రశేఖర్ సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై)గా పోలీస్‌శాఖలోకి ఎంపికయ్యారు. ఆయన తన విధి నిర్వహణను మొదటగా మదనపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ప్రొబేషనరీ ఎస్సైగా (పిఎస్సై) ప్రారంభించి, ఆ తర్వాత ఉమ్మడి చిత్తూరు, ప్రస్తుత అన్నమయ్య జిల్లాల్లోని పలు పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించారు. మదనపల్లి వన్ టౌన్, మదనపల్లి టూ టౌన్, నిమ్మనపల్లి, బి.కొత్తకోట, మొలకలచెరువు, వాల్మీకిపురం, శాంతిపురం, కె.వి.పురం మండలాల్లో ఎస్సైగా పనిచేశారు. 2010 సంవత్సరంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా పదోన్నతి లభించింది. మదనపల్లి సర్కిల్ స్టేషన్, పుంగనూరు, రాజంపేట, చిత్తూరు, రాయచోటి, సీసీఎస్ సీఐగా పని చేశారు. ప్రస్తుతం మదనపల్లి సీసీఎస్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న చంద్రశేఖర్, బాధ్యతలు చేపట్టిన నాటి నుండి తన మార్కు పరిపాలనను చూపించారు. జిల్లా పరిధిలో జరిగిన పలు క్లిష్టమైన దొంగతనం కేసులను చాకచక్యంగా ఛేదించారు. నిందితులను అరెస్ట్ చేయడమే కాకుండా, భారీ మొత్తంలో బంగారు ఆభరణాలను రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కీలక పాత్ర పోషించి ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్నారు. ప్రస్తుతం ఆయనకు డీఎస్పీగా పదోన్నతి లభించడంతో తోటి పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## పోలీసుల కోసం కాదు మీ ప్రాణాల కోసం..!

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



జరిమానా విధిస్తున్న సిఐ సాయిప్రసాద్

చౌడేపల్లి, జూలై 7 ప్రభాతవార్త

పోలీసుల కోసం కాదు మీ ప్రాణాల కోసం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పుంగనూరు రూరల్ సిఐ సాయిప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక బస్టాండులోని మూడు రోడ్ల కూడళ్లలో వాహనాలను తనిఖీ చేసారు. ఆయనే వాహనాలను స్వయంగా పరిశీలిస్తూ నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు, కార్లలో ప్రయాణించే వారు సీటుబెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేసారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ సంబంధిత రికార్డులు కల్గివుండాలన్నారు. మైనర్లకు వాహనాలిస్తే తల్లిదండ్రులకు చట్టపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదనీ, దీనివల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి ప్రమాద రహిత సమాజానికి తోడ్పాటు ఇవ్వాలన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నీలి నలుపు చెండాల పండుగ

ఉద్యమ ప్రస్తానానికి 32యేళ్ళు



చౌడేపల్లి, జూలై 7 ప్రభాతవార్త

ఎస్సీ వర్గీకరణ సాధనే ఏకైక లక్ష్యంగా జూలై 7 1994న ప్రకాశం జిల్లా ఈదముడిలో చిన్న గుడిసెలో ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ప్రస్థానం నేడు 32యేళ్ళు పూర్తి చేసుకొన్న సందర్భంగా మండలంలో ఎమ్మార్పీఎస్ జెండా రెపరెపలాడింది. మండలంలోని పెద్దకొండామర్రి పంచాయతీ కోటూరులో జెండాను ఆవిష్కరించి పండుగ చేసుకొన్నారు. పగడాల గోవిందు, దానియల్ ప్రసంగిస్తూ సరిగ్గా ఎమ్మార్పిఎస్ ఆవిర్భవించని రోజునే మందకృష్ణమాదిగా పుట్టిన రోజు కావడం గమనార్హమన్నారు. సామాజిక ఉద్యమాల్లో 61యేళ్ళు నిండిన మందకృష్ణమాదిగ కేవలం వర్గీకరణకే కాకుండా వికలాంగుల హక్కుల కోసం విహెచ్‌పిఎస్, అలాగే గుండె జబ్బులతో బాధపడుతున్న పేద పిల్లల ఉచిత వైద్యం కోసం ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు మూల కారకుడిగా నిలచారన్నారు. అనంతరం జెండాను ఆవిష్కరించి, కేక్‌కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. మల్లికార్జున, సుబ్రమణ్యం, ప్రభాకర్, చిట్టి, మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు





బద్వేల్ అర్బన్, జూలై 7 (ప్రభాతవార):

బద్వేల్ పట్టణం సిద్ధవటం రోడ్డు (ఫైర్ ఆఫీస్ వెనుక) సుమిత్రానగర్‌లో వెలసియున్న శ్రీ మహాలక్ష్మీ ్మ, గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఏకాదశి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ, గుడిసిపాటి అంకయ్య మరియు పలుము కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించబడుతున్నాయి, స్వామివారి బ్రహ్మోత్సవాలు టి.టి.డి. ఆగమపండితులు సుదర్శన సోమశేఖర్ స్వామి బృందం వీరేష్ చార్యులు, పవన్ స్వామి, బాలాజీ స్వామి, హేమంత్ హేమంత్ స్వామి, వెంకటేశ్వర్లు స్వామిఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణల మధ్య బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమాలు ఘనంగా మొదలయ్యాయి. మంగళవారం సాయంత్రం బ్రహ్మోత్సవాల మొదటి రోజైన సాయంత్రం 5:00 గంటల నుండి ఆలయంలో పలు విశేష పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా:విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం రక్షాబంధనము, మృత్స ంగ్రహణము యాగశాల ప్రవేశం, అంకురార్పణం గరుడ పట అధివాసము మరియు తీర్థప్రసాద వినియోగం అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించి, దైవానుగ్రహాన్ని పొందారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల శివారెడ్డి, చీదేళ్ల రమణయ్య మాదాపూర్ వెంకటరమణ, వల్లంకొండు రాఘవేంద్ర, అనీత్, సుబ్బారాయుడు తోపాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారించి తక్షణ చర్యలు తీసుకోవాలి

పీలేరు జూలై 7 ప్రభాతవార్త:

పీలేరు మండలం కాకులారం పల్లి పంచాయతీ దొడ్డిపల్లి గ్రామం నందు ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నేడు పీలేరు రెవిన్యూ డివిజన్ అధికారి నారాయణ రెడ్డి గారికి మాలమహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుమ్మల ధరణ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సర్వే నెం:1954లో (1.0000 ఎకరాగుట్ట)1974/7లో (1.0000 ఎకరా), 1079/1లో (1.1000. సెంట్లు),1076/1 లో (0.5900 సెంట్లు),1078/1లో (3.97000 సెంట్లు),1078/2లో (2.0000 ఎకరాలు)1139/10 (0.3700 సెంట్లు) 1999 లో (4.3200 సెంట్లు) పై పేర్కొన్న సర్వే నెంబర్ లలో గల గయ్యాళ్లు, గ్రామకంతాలు, పోరంబోకు, గుట్టలు, వంటి ప్రభుత్వ భూములపై రోజు, రోజుకూ పెరుగుతున్న ఆక్రమణలపై అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని సమాజానికి ఆస్తిగా ఉండాల్సి న ప్రభుత్వ స్థలాలు, బడాబాబులు, భూబకాసురులు, అగ్రకుల పెట్టాందారులు, స్వార్థపరుల చేతుల్లోకి వెళ్ళిపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించడానికి వెంటనే ప్రత్యేక సర్వే నిర్వహించాలి ఎలాంటి పక్షపాతం లేకుండా ఆక్రమణలను తక్షణమే తొలగించి భూములను స్వాధీనం చేసుకోవాలి ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి చట్టపరంగా కఠినంగా శిక్షి ంచాలి



భూములను రక్షించి, భవిష్యత్ తరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలి

ప్రభుత్వ స్థలాలు మళ్లీ ఆక్రమణకు గురికాకుండా గట్టి నిఘా మరియు రక్షణ చర్యలను ఏర్పాటు చేయాలి ప్రభుత్వ ఆస్తులపై జాప్యం చేయకుండా తక్షణమే స్పందించి క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రభుత్వ భూముల ఆక్రమణలపై రెవిన్యూ శాఖ మంత్రి, భూ పరిపాలన ప్రధాన కమిషనర్, జిల్లా కలెక్టర్, గార్ల కూడా ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నట్టు తెలిపారు కార్యక్రమంలో నాయకులు కొత్త పేట ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పీలేరు జూలై 7 ప్రభాతవార్త:

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ జన్మదిన, ఎంఆర్పిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఎంఆర్‌పిఎస్ కలకడ మండల అధ్యక్షులు వంగిమల హరినాథ ఆధ్వర్యంలో కల కడ మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్ జండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేద వర్గాల మహనీయులు చిన్న పిల్లల గుండె జబ్బుల కోసం ఆరోగ్యశ్రీ ని సాధించినటువంటి ప్రాణదాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కన్న కలల స్వరాజ్యాన్ని అనునిత్యం ఈ దేశంలో పేద ప్రజలకు అందిస్తున్నటువంటి మహాత్ముడు మరో అభినవ అంబేద్కర్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని ఎం ఆర్ పి ఎస్ ఉద్యమం కేవలం మాదిగల కోసమే కాకుండా ఈ దేశంలోని అన్ని వర్గాల ప్రజల కోసం ఉద్యమించిన నాయకుడు మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంఎస్పి పీలేరు నియోజకవర్గ కో ఇన్చార్జి ముదివేటి శ్రీనివాసులు, కలకడ ఎంఎస్పి నాయకులు వర్ల రెడ్డయ్య, ఎంఎస్పి సీనియర్ నాయకులు గుడిసెలపాటి రమణ, పీలేరు మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రెడ్డి కుమార్, ఎమ్మెస్పీ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, సీనియర్ నాయకులు రాచపల్లి వెంకటరమణ, మురళి, రాము, రాజా, వంగిమల్ల బాలాజీ, వంగిమల్ల మంజునాథ్, కలకడ మైనార్టీ నాయకులు సైడ్ షాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటిపేరు మార్పు**

జానుల్లా షేక్ మిరాజ్ ఉన్నిసా పాత పేరు భర్త షేక్ నజీర్ భాష ఇంటి నెం: 7/7061 మోచంపేట కడప సిటీ వైఎస్ఆర్ కడప ఏపీ మా ఇంటి పేరు (సర్ నేమ్) మార్చుకోబడినది షేక్ మెహ్రాజున్నిసా (కొత్త పేరు) నేటి నుండి షేక్ మెహ్రాజున్నిసగా గమనించగలరు.

# స్మార్ట్ కిచెన్‌తో కార్మికుల ఉపాధి కోల్పోకూడదనికి విజ్ఞప్తి

వేంపల్లె జూలై 07 ప్రభాతవార్త



స్మార్ట్ కిచెన్‌ల ఏర్పాటుతో మధ్యాహ్న భోజనం పథకం కార్మికులకు ఉపాధి కోల్పోకుండా చూడాలని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్మాణ దశలో ఉన్న స్మార్ట్ కిచెన్, మధ్యాహ్న భోజన పథకం అమలుపై తులసిరెడ్డి పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ 1995 ఆగస్టు, 15న అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. కేంద్రం 60, రాష్ట్రం 40 శాతం నిధులతో భాగస్వామ్య పథకమన్నారు. బాల బాలికలకు ఆకలి బారి నుంచి కాపాడేందుకు, వీరికి పౌష్టికాహారం అందించేందుకు, డ్రాప్ ఔట్స్ తగ్గించి, హాజరు శాతం, పెంచాలన్న లక్ష్యాలతో పథకాన్ని ప్రారంభించారన్నారు. దీంతో చాలా మటుకు డ్రాప్ ఔట్స్ తగ్గి, హాజరు శాతం పెరిగిందన్నారు. దీనితో పాటు అనేక మందికి ఉపాధి లభించిందన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్న భోజన పథకం అమల్లో మండలానికి ఒక స్మార్ట్ కిచెన్ ఏర్పాటు చేసి, అక్కడ నుంచి అన్ని పాఠశాలలకు ఆహారం సరఫరా చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అయితే కొన్ని పాఠశాలల్లో భోజనం ఆలస్యంగా అందుతోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయని తెలిపారు. ఆ ఆరోపణలకు ఆస్కారం లేకుండా, ఉన్న కార్మికులు ఉపాధి కోల్పోకుండా పటిష్టవంతంగా అమలు చేయాలని తులసిరెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒలు వెంకట్రామిరెడ్డి, స్టాలిన్, హెచ్ఎం శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులు ధర్మారెడ్డి, జనార్ధన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, ధృవకుమార్ రెడ్డి, రామకృష్ణ, ఉత్తన్న, అమర్, రవీంద్రారెడ్డి, రమణ, నాగరాజు, వేమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పెద్దమండెం జూలై 7 ప్రభాతవార్త

మండలంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలు అణగారిన కుటుంబాలకు హక్కుల కోసం ఎమ్మార్పీఎస్ పోరాడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజేంద్ర ఇన్చార్జ్ వెంకటప్ప అధికార ప్రతినిధి సురేంద్ర తలారి వెంకటరమణ రాములమ్మ శీనా చంద్ర తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం..



బ్రహ్మంగారి మఠం జూలై 07 ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని, ఎమ్మార్పీఎస్ జెండాను సీనియర్ నాయకులు సోమిరెడ్డి పల్లె నారాయణ, మండల అధ్యక్షుడు ఎర్రంపల్లె జ్ఞానేశ్వర్‌రావు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో 1994 జూలై 7న ప్రారంభమైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేటికి 32 సంవత్సరాలు పూర్తి చేసుకుందని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ, రిజర్వేషన్ల సాధన కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు చేపట్టి, ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ సుభాష్, ఎమ్మార్పీఎస్ నాయకులు చెన్నయ్య మాదిగ, దానం గురు ప్రసాద్, థామస్, కేశవ దేవా, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో కానిస్టేబుల్ మృతి

### మృతిని కుటుంబానికి అండగా ఉంటాం: ఎస్పీ

రాయచోటి జులై 7 ప్రభాతవార్త



టి.సుండుపల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గండి వెంకటేశ్వర్లు (46) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం కన్నుమూశారు. 2011 బ్యాచ్‌కు చెందిన ఆయన గత 15 ఏళ్లుగా కడప, అన్నమయ్య జిల్లాల్లో క్రమశిక్షణతో పనిచేసి ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు మరణంపై అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి సంతాపాన్ని వ్యక్తంచేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసు అధికారులు మృతుని నివాసం అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం మాసాపేట రెడ్డివారిపల్లి గ్రామానికి చేరుకొని మంగళవారం మృతుని అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు. దహన సంస్కారాల తక్షణ ఖర్చుల నిమిత్తం ఎస్పీ తరఫున లక్ష రూపాయల నగదును మృతుని సతీమణి ప్రమీలకు అందజేసి, కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## పట్టణాభివృద్ధి కోసం ముఖ్యమంత్రికి విన్నపం

### తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు చినబాబు

మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త :



ముఖ్యమంత్రికి విన్నవిస్తున్న దృశ్యం

జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణ సర్వతో ముఖాభివృద్ధి కోసం తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా మదనపల్లె పట్టణాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందన్నారు. ప్రధానంగా రోడ్ల అనుసంధానం, పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, విద్యా, వైద్య రంగాలను అభివృద్ధి, టమోటా మార్కెట్‌యార్డు అభివృద్ధి, తాగునీటిసమస్య శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల కోసం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలి

సిద్ధవటం జులై 7 ప్రభాతవార్త



ఆనుసిద్ధవటం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్ సిబ్బందిని ఆదేశించారు. సిద్ధవటం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ ను మంగళవారం ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దవటం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పెండింగ్ కేసులు, పలు రికార్డులు పరిశీలించామన్నారు. ఎక్సైజ్ పరిధిలోని సిద్దవటం, ఒంటిమిట్ట, అట్లూరు మండలాలు ఉన్నాయన్నారు. ఆయా మండలాల్లో ఎక్సైజ్ నేరాలు జంగకుండా ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించాలని సిబ్బందికి సూచించామన్నారు. ఆయా మండలాల్లో అక్రమ మద్యం మాదక ద్రవ్యాలు, నాటుసారా, గంజాయి విక్రయాలు జరగకుండా చూడాలన్నారు. అనుమానిత ప్రదేశాలలో నిఘా ఏర్పాటు చేయాలని సూచించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రాజశేఖర్, ఎక్సైజ్ ఎస్సై నారాయణ పాల్గొన్నారు.

## అమృతనగర్‌లో బీఎల్‌ఓలకు చిక్కులు

ప్రొద్దుటూరు క్రైం, జులై 7, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు పట్టణ పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ అమృతనగర్‌లో దాదాపు వెయ్యి ఓట్లు పైచిలుకు అడ్రస్సులు గల్లంతు కావడంతో బీఎల్‌ఓలు తలలు పట్టుకుంటున్నారు. ఓట్లకు సంబంధించిన సమాచారం ఆ ఇంటిలో ఉంటున్న వారు తెలపకపోవడం అధికారులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారు. గతంలో ఒక్కొక్క వ్యక్తి పది ఇళ్ల నుంచి వంద ఇళ్ల వరకు అమ్ముకొని సొమ్ము చేసుకున్నారు. మంగళవారం ఎన్నికల అధికారి డీఎల్‌డీవో రామాంజనేయులు ఎండీవో సూర్యనారాయణరెడ్డి పంచాయతీ సెక్రటరీ హేమంత్‌కుమార్, మాజీ సర్పంచ్ చంద్రారెడ్డిల ఆధ్వర్యంలో బీఎల్‌ఓలతో గ్రామ సచివాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో బీఎల్‌ఓలు అమృతనగర్ ఓటర్ల పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని పూర్తిగా విన్న తరువాత అధికారులు ఒక ఆటో తీసుకొని మైకుద్వారా ఓటర్లను చైతన్య పరిచి ఓటర్ల సమాచారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఒక్క ఓటు కూడా తీసేయకుండా ఖచ్చితమైన సమాచారాన్ని తీసుకోవాలని అధికారులు బూతు ఆఫీసర్లను ఆదేశించారు. ఓటు అక్కడ ఉండి పట్టణంలో ఇంకొక చోట ఉందా అన్న విషయాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి ఎక్కడైనా సరే ఒక చోట ఉండాలని ఈ విషయాన్ని ఓటర్లకు తెలియపరచాలన్నారు.



## సీసీ కెమెరాలు ఏర్పాటు అభినందనీయం

వేంపల్లి జూలై 07 ప్రభాతవార్త



ఐదు మండలాలకు కూడలిగా ఉన్న వేంపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక బీజేపీ నాయకులతో కలసి ఆర్టీసీ బస్టాండ్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత నెల 21న వేంపల్లి ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులు భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇక్కడ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కంట్రోలర్ లక్ష్మికి వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. అందుకు స్పందించిన ఆర్టీసీ అధికారులు ఈ రోజున బస్టాండ్‌లో కెమెరాలు ఏర్పాటు చేశారన్నారు. అందుకు అధికారులకు బీజేపీ నాయకులు అభినందనలు తెలియజేసారు. ప్రజాసమస్యల పరిష్కారమే కూటమి ధ్యేయం అన్నారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేయడం తన బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు లక్ష్మిరెడ్డి, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ప్రధానకార్యదర్శి పుష్పలత నాయక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియను సమన్వయంతో వేగవంతం చేయాలి

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్



సర్ ప్రక్రియను పరిశీలిస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త :

సర్ ప్రక్రియను మదనపల్లె నియోజకవర్గంలో వేగవంతం చేయాలని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. మంగళవారం మదనపల్లె రూరల్ మండలంలోని కొత్త ఇండ్లు గ్రామ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్)ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఇంటింటికి తిరిగి స్వయంగా ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తి చేసి ఓటర్లకు సహకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియ పూర్తి అయ్యేందుకు గడువు రోజు రోజుకు తగ్గుతుండడం వల్ల బిఎల్‌ఓలు, రాజకీయ పార్టీల బూత్‌లెవల్ ఏజెంట్లు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరుకు ఎన్యూమరేషన్ ఫారం అందేలా, ఎవరూ ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు దూరం కాకుండా శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సర్‌ప్రక్రియను విజయవంతం చేయడంలో ఓటర్లు సహకరించాలని కోరారు. ఓటుహక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అన్నారు. అర్హులైన వారందరూ ఓటరు జాబితా నుంచి తప్పిపోకుండా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి విఎస్.రెడ్డి, ఇర్ఫాన్, చిప్పలి మల్లికార్జుననాయుడు, బయ్యారెడ్డి, ఈశ్వర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్ కార్యక్రమంపై సమావేశం

పెండ్లిమర్రి, జులై 7, ప్రభాతవార్త:



మండల తహసీల్దారు కార్యాలయంలో మంగళవారం కమలాపురం ఈఆర్ఓ నీలమయ్య ఏఈఆర్ఓ, సూపర్‌వైజర్లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం పీఎస్ నంబర్ 183, 184, 185, 186, 187, 190 మరియు 191 బీఎల్‌ఓలు సర్ ప్రక్రియను ఏ విధంగా చేస్తున్నారో ఏఈఆర్ఓ శోభాన్‌బాబు, పెండ్లిమర్రి వారితో కలిసి పలువురు బీఎల్‌ఓలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సూపర్‌వైజర్లు, ఆపరేటర్లు పాల్గొన్నారు.

## డాక్టర్ మహమ్మద్ తాహా సేవలో మరువలేనివి

వీరాపునాయనపల్లి జులై 07 ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు పని చేసిన డాక్టర్ మహమ్మద్ తాహా బదిలీపై కడప డిఎంహెచ్ఓ ఆఫీస్ లోనే ప్రోగ్రాం ఆఫీసర్గా వెళ్లడం సంతోషకరంగా ఉందని డాక్టర్ లక్ష్మీ, డాక్టర్ ఖాదర్ బాషాలు అన్నారు ఆయన గత మూడు సంవత్సరాలుగా ఇక్కడ సిబ్బందితో మమేకమై టి హెచ్ సి అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు ఈ సందర్భంగా పలువురు ఏఎన్ఎంలు మాట్లాడుతూ తమకు తెలియని విషయాలను కూడా తెలియజేస్తూ తమను ముందుకు నడిపించారని అలాంటి డాక్టర్ ఇక్కడి నుంచి బదిలీపై వెళ్లడం ఒకపక్క బాధాకరమైనప్పటికీ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో పీహెచ్సీ సిబ్బంది ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలి..

కడప కార్పొరేషన్ జూలై 7 ప్రభాతవార్త:

ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఏపీ జేఏసీ కడప జిల్లా ఛైర్మన్ బి. శ్రీనివాసులు, జిల్లా సెక్రటరీ జనరల్ పి. మహేష్ బాబులు జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ ను కోరారు. ఈ మేరకు మంగళవారం కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్‌ను వారి ఛాంబర్‌లో కలిసి ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏపీ జేఏసీ కడప జిల్లా ఛైర్మన్ బి. శ్రీనివాసులు మాట్లాడుతూ పీఆర్సీ కమిటీని తక్షణమే నియమించి, మధ్యంతర భృతి (ఐఆర్) ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు, సరెండర్ లీవ్ బకాయిలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కలెక్టర్ ను ఓ రామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి. నిత్యపూజయ్య, జిల్లా కోశాధికారి టీ.శ్రీనివాసులు, సంయుక్త కార్యదర్శి డి.పద్మనాభరావు, జేఏసీ కార్యనిర్వాహక కార్యదర్శి సైలేశ్వర్ రెడ్డి, వైస్ ఛైర్మన్ గోపి శ్రీనివాస్, ప్రవీణ్ సిటీ ఉపాధ్యక్షులు కృష్ణకుమారి, అంకిరెడ్డి, ఇరిగేషన్ జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాసులు నాల్గవ తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు కాటమయ్య, జానకి, అరుణ, వరదయ్య ఉద్యోగులు పాల్గొన్నారు.



## వెలుగుసంస్థ 30వ వసంత వేడుకలు



అభినందిస్తున్న దృశ్యం

మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త :

పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగుసంస్థ 30వ వసంత వేడుకలు మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిధులుగా ఎం.ఉదయ్ కార్తికేయరెడ్డి, దేవేంద్రరెడ్డిలు హాజరై జ్యోతి ప్రజ్వళన చేసి వెలుగు సంస్థ వ్యవస్థాపకురాలు దివంగత పద్మజ పాలరాతి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెలుగు సెక్రటరీ ఉదయమోహన్‌రెడ్డి, కన్వీనర్ భాగ్యలక్ష్మిలు మాట్లాడుతూ దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమం కోసం 1997లో వెలుగుసంస్థను ప్రారంభించడం జరిగిందన్నారు. 30వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వేడుకలు నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ దివ్యాంగులకు, వృద్ధులకు నిరంతర సేవలు అందిస్తున్న వెలుగు సెక్రటరీ ఉదయమోహన్‌రెడ్డిని అభినందించారు. అనంతరం శాలువతో సత్కరించి వెలుగుసంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ లీనాకుమారి, సోషల్‌వర్కర్ గీతా, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ

దువ్వూరు, జూలై 07, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన దువ్వూరులోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. జై కిసాన్ జంక్షన్ అలాగే పలు ప్రైవేట్ దుకాణాలను పరిశీలించి ఎరువుల విక్రయాల్లో పాటించవలసిన నిబంధనల గురించి తెలియజేశారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా పలు ఎరువులకు సంబంధించిన శాంపిల్స్ తీసి వాటిని ప్రయోగశాలకు పంపుతున్నట్టు తెలిపారు. వాటి నాణ్యత పై పరీక్షా కేంద్రంలో పరీక్షించి వచ్చిన తర్వాత వాటిని పరిశీలిస్తామన్నారు. అలాగే యూరియా, డిఏపి అమ్మకాలు యాప్ ద్వారా మాత్రమే విక్రయించాలని తెలిపారు. ఇతర రసాయనిక ఎరువుల ధరలను సంచిపై ముద్రించిన వాటిని మాత్రమే ధర తీసుకోవాలని, ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. ఎరువులను అధిక ధరలకు అమ్మితే రైతులు తమ దృష్టికి తీసుకొని వస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంపిల్స్ ను ల్యాబ్ కు పంపుతున్నట్లు పేర్కొన్నారు.

## ఖాళీ అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి

పెండ్లిమర్రి, జులై 7, ప్రభాతవార్త:



ఏపీలో అధ్యాపకుల కొరతతో ఉన్నత విద్య తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డి.ఎం.ఓబులేసు యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం వైవీయూలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలలు, ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో అధ్యాపకుల కొరత రోజు రోజుకు పెరుగుతోందన్నారు. విద్యను అభివృద్ధి చేయాల్సిన ప్రభుత్వం నియామకాలను చేయకపోవడం వల్ల ప్రభుత్వ కళాశాలలు వెనకబడి పోతున్నాయన్నారు. ప్రభుత్వం స్పందించాలని లేనిపక్షంలో నిరుద్యోగ యువత, విద్యార్థులు కలిసి ఆర్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని డీఎం ఓబులేసు యాదవ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వంశీ, పి.రెడ్డి సాయి, జిల్లా ఉపాధ్యక్షులు బాల సుందరం, ప్రకాష్ పాల్గొన్నారు.

## సబ్సిడీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

లక్కిరెడ్డిపల్లి: జులై 07 ప్రభాతవార్త

ఉద్యాన శాఖ ద్వారా అందిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల ఉద్యానశాఖ అధికారిని సింధూరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తున్న మామిడి, జామ, బత్తాయి, దానిమ్మ, సీతాఫలం, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్, ఉసిరి ఇలాంటి కొత్త తోటల ఏర్పాటుకు ఏరియా విస్తరణకు ప్రభుత్వం సబ్సిడీతో అందిస్తుందని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే ఫార్మ్ పాండ్లు, సోలార్ క్రాప్ డ్రైయర్లు, షెడ్ నెట్ నిర్మాణాలు, మష్రూమ్ ఉత్పత్తి యూనిట్లు, లాంటి పథకాలపై ఆసక్తి ఉన్న అర్హులైన రైతులు తమ సమీప రైతుసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పథకం యొక్క అర్హతలు సబ్సిడీ వివరాలు అవసరమైన పత్రాలు మరియు ఇతర సమాచారం కోసం ఉద్యాన శాఖ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

## అక్రమ పింఛన్లపై విచారణకు ఆదేశాలు

ముద్దనూరు, జూలై 07 (ప్రభాతవార్త):

మండలంలోని వేల్పుచర్ల గ్రామంలో వృద్ధాప్య, వికలాంగుల తదితర సామాజిక భద్రత పింఛన్ల పంపిణీలో అక్రమాలు జరుగుతున్నాయంటూ జిల్లా అధికారులకు స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు అందడంతో ఎంపీడీవో రాధా కృష్ణవేణి విచారణకు ఆదేశాలు జారీ చేశారు. గ్రామంలో అర్హులైన వృద్ధులు, వికలాంగులకు పింఛన్లు అందకపోగా, అనర్హులు అక్రమంగా పింఛన్లు పొందుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన ఎంపీడీవో రాధాకృష్ణవేణి, జిల్లా అధికారుల సూచనల మేరకు సమగ్ర విచారణ చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్పందనలో అందిన ఫిర్యాదుపై పూర్తిస్థాయి విచారణ నిర్వహించి, అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో స్పష్టం చేశారు.

## అనాధలకు అన్నదానం

కలసపాడు, జులై 7 ప్రభాత వార్త:

మండలంలోని చెన్నారెడ్డి పల్లి గ్రామానికి చెందిన ముత్తుముల సూర్యనారాయణరెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా వారి సతీమణి ముత్తుముల లక్ష్మీదేవమ్మ కుమారుడు ముత్తుముల జగన్ మోహన్ రెడ్డి కాశినాయన మండలం సగిలేరు ఒడ్డున ఉన్న వివేకానంద సేవ ఆశ్రమంలో మంగళవారం అనాధలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు అన్నదానం చేయడం మహా గొప్ప వరమని తెలియజేశారు.

## క్షయ వ్యాధిని నిర్మూలిద్దాం



దువ్వూరు, జూలై 07, ప్రభాతవార్త:

మండలంలో అన్ని గ్రామాల్లోనూ క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని వైద్యాధికారి డాక్టర్ వికచిత తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా 105 మందికి నూతన పరికరంతో ఎక్స్ రే లు తీసినట్లు తెలిపారు. దీని ద్వారా అప్పటికప్పుడే వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. దగ్గు, జ్వరం ఉండడం, బరువు తగ్గడం, ఆకలి మందగించడం వంటివి ఉంటే వైద్యులను వెంటనే సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజగోపాల్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వార్త ఎఫెక్ట్.. 12 మందికి మెమోలు..

ఖాజీపేట, జులై 7,ప్రభాతవార్త



మండలంలోని ముత్తులూరుపాడు సెక్టార్ అంగన్వాడీ కేంద్రాల్లో విధుల నిర్వహణలో నిరక్ష్యం, తప్పుడు హాజరు, పర్యవేక్షణ లోపాలపై సోమవారం వెలువడిన "అంగన్‌వాడీల్లో పర్యవేక్షణ లోపం!" కథనం అధికారులను కదిలించింది. మైదుకూరు రూరల్ సీడీపీఓ శ్రీదేవి, సూపర్‌వైజర్ శ్రీదేవి స్పందించి సంబంధిత కేంద్రాలను పరిశీలించి క్రమశిక్షణ చర్యలు చేపట్టారు. తనిఖీల్లో విధి నిర్వహణలో నిరక్ష్యంగా వ్యవహరించిన సిబ్బందిని గుర్తించి 12 మంది అంగన్వాడీ సిబ్బందికి మెమోలు జారీ చేసినట్లు సూపర్వైజర్ శ్రీదేవి వెల్లడించారు. కేంద్రాల నిర్వహణ, చిన్నారులకు అందాల్సిన సేవలు, గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేసే పోషకాహారంలో ఎలాంటి నిరక్ష్యం లేదా అవకతవకలు చోటుచేసుకోకుండా చర్యలు తీసుకుంటున్నామని సూపర్వైజర్ శ్రీదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఇకపై విధుల్లో అలసత్వం ప్రదర్శించినా, తప్పుడు హాజరు నమోదు చేసినా, పోషకాహారాన్ని పక్కదారి పట్టించినా కఠిన శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాల పనితీరుపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రభుత్వ సేవలు అర్హులైన లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## వృద్దుల సంక్షేమం కోసం కృషి : రాష్ట్ర సెక్రటరీ డాక్టర్ మునిగోపాలక్రిష్ణ

మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త :

వృద్దులు, పదవీవిరమణ పొందిన ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేయనున్నట్లు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎన్.మునిగోపాలక్రిష్ణ తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతందన్నారు. అదే విధంగా వృద్దులు ఎక్కడైనా ఇబ్బందులు పడుతుంటే తమ దృష్టికి తెస్తే వారి సంక్షేమం కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైల్వేలో వృద్దులకు రాయితీ కల్పించేందుకు కూడా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగులు కూడా సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తెస్తే అసోసియేషన్ తరపున పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు. వృద్దుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కూడా అర్హులైన వృద్దులకు పెన్షన్లు మంజూరు చేయాలని కోరారు.



## గృహ నిర్మాణంపై గ్రామ సభ

దువ్వూరు, జూలై 07, ప్రభాతవార్త:

స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ పథకం కింద గృహ నిర్మాణంపై గృహ నిర్మాణ శాఖ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ అర్హుల జాబితాను రూపొందించారని, ఆ జాబితాలో ఉన్న పేర్లు పక్కా గృహానికి అర్హులా అనర్హులా అని నిర్ధారించేందుకు ఈ గ్రామసభ జరుగుతున్నట్లు తెలిపారు. దీనిలో ఎవరైనా అనర్హులు ఉంటే వారి పేర్లు తెలియజేయాలని పేర్కొన్నారు. ఈ ఇళ్లకు త్వరలో ధ్రువీకరణ పత్రాలు ఇస్తారని వెంటనే గృహ నిర్మాణం చేసుకోవచ్చు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి, గృహ నిర్మాణ సిబ్బంది పాల్గొన్నారు.



# నిర్దేశిత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను నాణ్యతతో పూర్తి చేయాలి





**లక్కిరెడ్డిపల్లి: జులై 07 ప్రభాతవార్త**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ సర్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మంగళవారం మండలంలోని కోనంపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పోలింగ్ స్టేషన్ నెం. 8తో పాటు లక్కిరెడ్డిపల్లి టౌన్‌లోని పోలింగ్ స్టేషన్ నెం. 18ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న తీరు, హౌస్‌హోల్డ్ ఎన్యూమరేషన్ ఫారాల సేకరణ, వాటి ప్రదర్శన, నమోదు ప్రక్రియలను జిల్లా కలెక్టర్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి మినహాయించ బడకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన ఓటర్ల వివరాలను సమగ్రంగా నమోదు చేయడంతో పాటు, కొత్తగా అర్హత పొందిన వారి పేర్లు చేర్చడం, ఇతర ప్రాంతాలకు శాశ్వతంగా మారిన వారి వివరాలు, మరణించిన ఓటర్ల సమాచారాన్ని ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నమోదు చేయాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని ఎలాంటి జాప్యం లేకుండా ఆన్‌లైన్‌లో డిజిటలైజేషన్ చేసి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. ఓటరు జాబితా ఖచ్చితత్వమే ఎన్నికల పారదర్శకతకు పునాదిగా నిలుస్తుందని పేర్కొంటూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తూ గడువులోగా అన్ని పనులను నాణ్యతతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించి, ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఈ ప్రత్యేక అవకాశాన్ని వినియోగించుకొని తమ ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు, సవరణలు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ క్రాంతి కుమార్, ఆర్ఐ రాజేష్ కుమార్, ఎన్నికల శాఖ అధికారులు, బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు) తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఓటర్ల జాబితా పై పరిశీలన

**దువ్వూరు, జూలై 07, ప్రభాతవార్త:**

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన సర్ ఓటర్ల జాబితాపై డిప్యూటీ కలెక్టర్, నియోజకవర్గం ఈఆర్ఓ జాన్ ఎల్విన్ పరిశీలించారు. మండల కేంద్రమైన దువ్వూరులో సర్ ఓటర్ల జాబితా పూర్తి చేయడంలో వెనుకబడి ఉండటంతో దీనిపై సమగ్రంగా బీఎల్ఓ లతో పరిశీలించారు. ఎందుకు ఇక్కడ తక్కువగా జరుగుతుంది అనే విషయాలను గమనించి అందరినీ కలుపుకొని వెళ్లి పూర్తి చేయాలన్నారు. ఈ పరిశీలనలో తహసిల్దార్ సునీత, ఎంపీడీవో సుబ్బారెడ్డి, మైదుకూరు తహసిల్దార్ నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# ఆశ డే

**కలసాపాడు, జూలై 7 ప్రభాతవార్త:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ డే సందర్భంగా రక్తహీనత నివారణ, ఫ్యామిలీ ప్లానింగ్, నాన్ కమ్యూనికల్బ్ డిసీజ్, నివారణ, రిస్క్ ఫాక్టర్, స్ట్రెస్ మేనేజ్మెంట్, హెల్త్ వెల్నెస్ సెంటర్ లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వైద్య అధికారి డా" కంభంపాటి సాయి తేజ తెలియజేసారు. అలాగే ఈనెల 11వ తేదీ నుంచి 17 తేదీ వరకు ప్రపంచ జనాభా దినోత్సవం వీక్, స్టాప్ డయేరియా క్యాంపెయింగ్ మరియు 28 జూలై ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం కూడా జరగాలని తగిన పోస్టర్స్ తో అన్ని విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బంది సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకట సుబ్బమ్మ, మేల్ హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం (ఏ . యన్.యంస్) (యంఎల్‌హెచ్‌పీస్) ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటర్ల SIR ప్రక్రియ వేగవంతం చేయాలి



**రాయచోటి జూలై 07 ప్రభాతవార్త**

ఓటర్ల SIR ప్రక్రియ వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ పి.రమణా రెడ్డి పేర్కొన్నారు. రాయచోటిలోని మంగళవారం పలుసచివాలయాల పరిధిలోని పోలింగ్ కేంద్రాల్లో SIR ప్రక్రియ అనుకున్న స్థాయిలో జరగకపోవడం (తక్కువ శాతం నమోదు) పై మున్సిపల్ కమిషనర్ పి. రమణారెడ్డి మరియు అర్బన్ SGSW మేనేజర్ బొడ్డేపల్లి శ్రీనివాసరావు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రోజు వారు క్షేత్రస్థాయిలో (ఫీల్డ్ విజిట్) పర్యటించి పరిస్థితిని సమీక్షించారు. ముఖ్యంగా క్రింది పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రగతి తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా కమిషనర్ రమణారెడ్డి మాట్లాడుతూ కింద తెలిపిన పిఎస్ నెంబర్లలో పోలింగ్ కేంద్రాల పరిధిలో ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు.బోస్ నగర్ 3 సచివాలయం: శిలీ వ్ని. 88, 114, 115, 116 కొత్తపేట స్టేట్, గాలివీడు రోడ్డు కే. రామాపురం సచివాలయాల పరిధి: PS వ్ని. 94, 96, 97, 98, 99, 100, 102, 103, 104 ఎస్.ఎన్. కాలనీ పరిధి PS No.111, 112 ఎస్.ఎన్. కాలనీ2 ఎస్.టి. కాలనీ2 పరిధి: PS No. 119, 120, 121చర్చి వీధి పరిధి: PS No. 90 మాసాపేట 1 మరియు 25వ సచివాలయ పరిధి: PS No. 165, 167, 169 ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంతాల సూపర్ వైజర్స్, బి.ఎల్.ఓలు మరియు అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన బి.ఎల్.ఏలు చురుగ్గా పాల్గొని, పరస్పరం సహకరించుకుంటూ ఓటర్ల నమోదు ప్రక్రియను వంద శాతం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# డెంగ్యూపై అవగాహన కార్యక్రమం



**సిద్ధవటం, జూలై 7 ప్రభాతవార్త**

ఆశ డే సందర్భంగా డెంగ్యూ వ్యతిరేక వారోత్సవాలు నిర్వహించి డెంగ్యూ పై అవగాహన కల్పించారు మండల కేంద్రమైన సిద్ధవటం లోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహంలో మంగళవారం ఆశా డే నిర్వహించి డెంగ్యూ వ్యతిరేక వారోత్సవాల నిర్వహించారు ఈ సందర్భంగా మలేరియా సభ్యులు అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ పి కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలోని బిసి బాలుర వసతి గృహంలో ఆశా డే సందర్భంగా జులై 1 నుండి 31 వరకు జరిగే డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన నిర్వహించామని విలేజి క్లినిక్ పరిధిలోని అన్ని ప్రాంతాల ప్రజలకు శుభ్రత పరిశుభ్రతపై సిబ్బంది తెలపాలని గృహాల చుట్టూ నీరు నిలవ లేకుండా చూడాలని గృహాల తొట్లలో పాత నీరు తొలగించి కొత్త నీటిని నింపితే లార్వా ఉత్పత్తి కాకుండా ఉంటుందని ప్లాస్టిక్ గ్లాసులు, పూల మొక్కలు, పాత టైర్లు, కొబ్బరి బోండాలలో నీరు నిలవ లేకుండా ఉంచితే దోమలు వ్యాప్తి చెందవన్నారు. ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో వైద్యుని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మురళీమోహన్, సిహెచ్ ఓ లక్ష్మీనరసింహ మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు, సూపర్వైజర్లు శారదా దేవి, మోలాలి, హెల్త్ అసిస్టెంట్, వెంకటసుబ్బయ్య ఆరోగ్య కార్యకర్తలు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# బీసీ బాలికల ఇంటిగ్రేట్ వసతి గృహం తనిఖీ

**పీలేరు, జూలై 7 ప్రభాతవార్త**

ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల్లో పేద విద్యార్థులకు ఇచ్చిన పప్పుదినుసులను అమ్ముకుంటారా అంటూ హాస్టల్ వార్డెన్లపై ఏపీ ఫుడ్క కమీషన్ కమిటీ సభ్యులు గంజిమాల దేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పీలేరు పట్టణంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బీసీ బాలికల ఇంటిగ్రేటెడ్ వసతిగృహాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు అందిన ఫిర్యాదు మేరకు హాస్టల్‌కు కదుగునీరు, గంజినీరుకు వచ్చే ఓ మహిళ ద్వారా కందిపప్పు, పెసరపప్పు, శెనగలు విక్రయిస్తున్నారని ఆధారాలు ఉన్నాయని తెలిపారు. ఈ అమ్మకాల్లో ఎవరెవరి పాత్ర ఉందో గుర్తించి వారికి సోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి తేజశ్వనికి ఆదేశాలు ఇచ్చారు. హాస్టల్ నుంచి వ్యర్థాలు తీసుకెళ్లేవారు గేటు బయటే ఉండాలని, లోనికి ప్రవేశించుతగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహం, గిరిజన బాలుర గురుకుల పాఠశాల, తిరుపతి రోడ్డులోని ఏపీ గురుకుల బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ఎలాంటి అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిలా బీసీ సంక్షేమ శాఖ అధికారి అధికారులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



భోజన వసతిపై విద్యార్థులను అడిగి తెలుసుకుంటున్న రాష్ట్ర ఫుడ్ కమిషనర్

# అనూష మృతి: నిందితుల అరెస్టుకై ఆందోళన.. డీఎస్పీ హామీతో విరమణ

**పోరుమామిళ్ల రూరల్, జూన్ 07ప్రభాత వార్త :**

బి. కోడూరు మండలం ఐత్రంపేట గ్రామానికి చెందినఅనూష మృతికి కారణమైన భర్త సాయినాథరెడ్డితో పాటు అత్తామామలు, అక్క, బావలను అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ మృతురాలి బంధువులు పోరుమామిళ్ల ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట రాస్తారోకో చేపట్టారు. రోడ్డుపై బైఠాయించడంతో ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న బద్వేలు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలుస్తామని నిందితులకు కఠిన శిక్షపడేలా చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు అధికారులను ఆదేశిస్తామన్నారు. అనంతరం మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ వెంటనే అక్కడికి చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. ఎఫ్ఐఆర్‌లో నమోదైన ఐదుగురు నిందితులను అరెస్టు చేసి, చట్టపరంగా శిక్షిస్తామని హామీ ఇవ్వడంతో మృతురాలి బంధువులు తమ ఆందోళనను విరమించారు.



# సర్ సర్వేలో భాగంగా సచివాలయం తనిఖీ



**సుండుపల్లి, జూలై 07, ప్రభాతవార్త:**

(సర్)సర్వేలో భాగంగా కడప రెవిన్యూ డివిజనల్ అధికారి మల్లికార్జునుడు సుండుపల్లి గ్రామ సచివాలయాన్ని 7 వ తేదీ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ ఓటర్ జాబితా సవరణ సర్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని తెలిపారు ఈనెల 14వ తేదీ నాటికి ఎన్యుమరేషన్ పారాలు ఓటర్ల వద్దకు చేర్చి ఓటర్లు ఇచ్చిన సమాచారం ప్రకారం అప్లికేషన్ పూర్తి చేసి బిఎల్ఓ లాగిన్లో నమోదు చేయాలన్నారు అనర్హులు ఉంటే గుర్తించి తొలగించాలన్నారు క్షేత్రస్థాయిలో జరుగుతున్న ఈ ప్రక్రియ ఇంటింటి సర్వే పారాల పంపిణీ వివరాల నమోదు చేసే తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడారు కార్యక్రమాన్ని పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సూచించారు అర్హులందరికీ ఓటర్ పారలు అందేలా చర్యలు తీసుకోవాలని పూర్తి వివరాలుతో ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అవసరమైతే మండలంలోని అన్ని శాఖల అధికారులు సిబ్బందిని వినియోగించుకుని ప్రక్రియను పూర్తిచేసేలా చూడాలని తాసిల్దార్ కు ఆదేశించారు ఓటర్ల అవగాహన కలిగేలా గ్రామాల్లో వేగవంతంగా ప్రచారం చేయాలని చెప్పగా ఆటో ద్వారా ప్రచారం చేస్తున్నట్టు తాసిల్దార్ వేణుగోపాల్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వినీత్ కుమార్ రెడ్డి రెవిన్యూ ఇన్స్పెక్టర్ జ్యోతిర్మయి సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టండి

**పెద్దమండెం జూలై 7 ప్రభాతవార్త**

మండలంలో పార్టీలకతీతంగా గ్రామపంచాయతీలలో అభివృద్ధిపై దృష్టి సారించాలని ఎంపీపీ పూర్ణచంద్రిక అన్నారు. మంగళవారం జరిగిన మండల సమైక్య సమావేశంలో ఆమె పాల్గొన్నారు గతవారం జరిగిన మండల సమావేశం అధికారులు రాలేదని వాయిదా వేసిన విషయం తెలిసిందే దీంతో మలి విడత జరిగిన సమావేశంలో అధికారులు తమ శాఖలపై జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు వాటిల్లోని లోపాలను గుర్తించి జరగని వాటిపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు అనంతరం గ్రామాల్లో విధిలైట్లు పరిసరాల పరిశుభ్రత డ్రైనేజీ కాలవలు కూడిక తీత పనులను అన్ని పంచాయతీలలో నిర్వహించాలన్నారు ఉపాధి పనుల్లో అక్రమాల జరుగుతున్నాయని ప్రశ్నించారు. పీఎం కిసాన్ నిధులు 2000 రూపాయలు చాలా మందికి జమ కాలేదని అధికారులను ప్రశ్నించారు వాటిపై వివరణ త్వరలో ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎస్ఐ ఆర ఓటర్ల జాబితాపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వాటిని ప్రజలకు సున్నంగా వివరించాలని తహసీల్దారును కోరారు ఎస్ఐ ఆర పేర్ల నమోదులో బిఎల్వోలు అవగాహన కల్పించి వారి వద్ద నుండి ఇన్వరేషనులను వరితగతిన పొందాలన్నారు అలాగే మండల స్థాయిలో అధికారులు తమ తమ శాఖలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు సమస్యలు పరిష్కరించి వారి అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పేరమ్మ వైస్ ఎంపీపీ చంద్రారెడ్డి కో ఆప్షన్ ఖాదరవల్లి ఎంపీడీవో శ్రీధర్ డిప్యూటీ ఎంపీడీవో విమల కుమారి మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

# వర్షాల కోసం పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

సింహాద్రిపురం మహిళా భక్తుల ఆధ్వర్యంలో పాలాభిషేకం

వరుణదేవుని అనుగ్రహం కోసం ప్రార్థనలు



**పులివెందుల, జూలై 7, ప్రభాతవార్త :**

వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుఖసంతో షాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ అనంతపురం జిల్లా ఆత్మకూరు మండలం పంపనూరులోని సుబ్రహ్మ ణ్యేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కడప జిల్లా సింహాద్రిపురం మండలానికి చెందిన సుమారు 20 మంది మహిళా భక్తులు ఈ పూజల్లో పాల్గొని వరుణదేవుని కరుణ కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాయలసీమ భాగవత భక్త సమాజం మీడియా కన్వీనర్ యాగంటి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా స్వామివారికి పాలాభిషేకం నిర్వహించి, అనంతరం ఆలయం చుట్టూ వరుణదేవుడు కరుణించాలని కోరుతూ ప్రదక్షిణలు చేశారు. రాయలసీమలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈ పూజలు నిర్వహించినట్లు యాగంటి బాలకృష్ణారెడ్డి తెలిపారు.పూజల అనంతరం ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ఆలయ సేవకుడు రేనాటి నాగేశ్వరరెడ్డి సహకారం అందించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, వరుణదేవుని అనుగ్రహం కోసం త్వరలో సింహాద్రిపురంలోని ఆలయంలో శ్రీ విరాట పర్వం పఠనం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 10వ తేదీ నుంచి నిడివెల్ల శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భాగవత సప్తాహ పఠనం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా ఈ నెల 15వ తేదీ నుంచి పులివెందుల శ్రీ వారి ఆలయంలో నెల రోజులపాటు వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ శ్రీ విరాట పర్వం పారాయణం చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# సంక్రమణ, అసంక్రమణ వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలి

**బద్వేలు అర్బన్, జూలై 7, ప్రభాతవార్త**

సంక్రమణ, అసంక్రమణ వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి జి. రాజేష్‌కుమార్ అన్నారు. బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో పట్టణ ఆరోగ్య కేంద్రాలు కోటవీధి, సురేంద్రనగర్, గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లె ఆరోగ్య సిబ్బంది, హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి జాతీయ ఆరోగ్య కార్యక్రమంపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సర్వేలు నిర్వహించి అనుమానిత కేసులను గుర్తించి నమోదు చేసి సకాలంలో చికిత్స అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం కొనసాగుతున్న అసంక్రమణ వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమంలో భాగంగా 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి 4.0 వెర్షన్‌లో సర్వైకల్ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్, రక్తపోటు, మధుమేహం వంటి వ్యాధులకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి పై అధికారులకు నివేదించాలని తెలిపారు. మాతా-శిశు సంరక్షణలో భాగంగా ప్రతి గర్భిణీ, అర్హులైన దంపతులను ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ నంబర్‌తో నమోదు చేయాలని సూచించారు. సురేంద్రనగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, హైపర్‌టెన్షన్, మధుమేహం వంటి అసంక్రమణ వ్యాధుల అనుమానిత కేసులను ముందుగానే గుర్తించి ఉన్నత వైద్య కేంద్రాలకు రిఫర్ చేయాలని సూచించారు. సబ్ యూనిట్ ఆఫీసర్ బ్రహ్మాజీ మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య మాట్లాడుతూ ఈ నెల 11 నుంచి 18వ తేదీ వరకు నిర్వహించే ప్రపంచ జనాభా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా అర్హులైన దంపతుల సంరక్షణ, గర్భిణుల జాగ్రత్తలు, శిశు సంరక్షణ, తల్లిపాల ప్రాధాన్యం, కుటుంబ నియంత్రణ పద్ధతులపై మెప్మా, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖలు, స్వయం సహాయక సంఘాల సహకారంతో ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శశివర్ధన్ రెడ్డి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కె. చంద్రావతి, హెల్త్ అసిస్టెంట్లు వి. జనార్ధన్ రావు, శ్రీరాములయ్య, ఏఎన్ఎంలు తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.





# వైట్‌లైన్స్ ఛాంపియన్ షిప్‌లో మొదటి బహుమతి

**మదనపల్లె, జులై 7 ప్రభాతవార్త :**

వైట్‌లైన్స్ ఛాంపియన్ షిప్ లీగ్ జూనియర్స్ అండర్-12లో మదనపల్లె మున్సిపల్ కమిషనర్ ప్రమీల కుమారుడు పులిగడ్డ శ్రీకర నిషాన్ అద్భుత ప్రతిభ కనపరచి మొదటి బహుమతి అందుకొన్నాడు. విద్యార్థి ప్రతిభ పట్ల కోచ్ భాస్కర్‌నాయుడు అభినందించారు. విద్యార్థి కేంద్రీయ విద్యాలయ సెంట్రల్‌స్కూల్‌లో చదువుతున్నాడు. వైట్‌లైన్స్ ఛాంపియన్ షిప్‌లో గెలుపొంది బహుమతి అందుకోవడం పట్ల సెంట్రల్‌స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించారు. గతంలో కూడా ఈ విద్యార్థి పులిగడ్డ శ్రీకర్ నిషాన్ ఓపెన్ టెన్నీస్ టోర్నమెంటులో కూడా విశేష ప్రతిభ కనపరచి విజేతగా నిలిచాడు. నిషాన్ చిన్నవయస్సులోనే క్రీడల్లో నైపుణ్యత సాధిస్తూ రాణిస్తుండడం పట్ల క్రీడాభిమానులు, పట్టణ ప్రముఖులు ప్రత్యేకంగా అభినందించారు.



విద్యార్థినిని అభినందిస్తున్న దృశ్యం

# అభాగ్యురాలి కన్నీళ్లు తుడిచిన నాయకులు

**నందలూరు , జులై 7 ప్రభాతవార్త :**

నాగిరెడ్డిపల్లి పంచాయతీ నారాయణరాజుపేట గ్రామానికి చెందిన ముక్కర వెంకటలక్ష్మి కుటుంబాన్ని బీజేపీ, టీడీపీ నాయకులు పరామర్శించి మానవత్వం చాటుకున్నారు. ఐదేళ్ల క్రితం భర్త మరణించడంతో నలుగురు కుమార్తెలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆమెకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. కార్యక్రమంలో రాచూరి మురళి, వీరబల్లి జయకు మార్ రెడ్డి, పఠాన్ మెహర్ ఖాన్, పంబల శివ నరసింహులు, తిరుపతి వెంకటరమణ పాల్గొన్నారు.

# మండల పరిషత్ ఆఫీసులో ఫైల్స్ అకస్మిక తనిఖీ

**జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ ఎన్.రామచంద్రా రెడ్డి,**

**మైదుకూరు, జూలై 07, ప్రభాతవార్త:**

కడప జిల్లా పరిషత్ డిప్యూటీ ముఖ్య కార్యనిర్వహణాధికారి మంగళవారం మైదుకూరు మండల పరిషత్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణను సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జనరల్ ఫండ్ ఖాతాలు, 15వ ఆర్థిక సంఘం (ఎఫ్ఎఫ్‌సి) గ్రాంట్‌కు సంబంధించిన రికార్డులు, స్వచ్ఛ రథం నిర్వహణకు సంబంధించిన లాగ్‌బుక్, సిబ్బంది హాజరు రిజిస్టర్, నగదు పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు, కార్యాలయ నిర్వహణ రికార్డులు తదితర పత్రాలను పరిశీలించారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించి సక్రమంగా నిర్వహించాలని, ప్రభుత్వ నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలని, కార్యాలయ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. స్వచ్ఛ రథం నిర్వహణ, ఇంధన వినియోగం, వాహన నిర్వహణ వివరాలు, లాగ్‌బుక్ నమోదు తదితర అంశాలను పరిశీలించి నిబంధనల మేరకు అన్ని నమోదులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రజలకు అందించే సేవల్లో జాప్యం లేకుండా స్పందించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలులో నాణ్యత, పారదర్శకత మరియు జవాబుదారీతనంతో పనిచేయాలని పేర్కొన్నారు.ఈ తనిఖీ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు విద్యాసామగ్రి పంపిణీ

**ప్రొద్దుటూరు జూలై 7 ప్రభాతవార్త**

ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు సాయి హాస్పిటల్ నిర్వాహకుడు డాక్టర్ నిరంజన్ రెడ్డి సహకారముతో విద్యార్థులకు మంగళవారం విద్యాసామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ అర్చన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని తెలిపారు. ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ అధ్యక్షుడు చిప్పగిరి ప్రసాద్ మాట్లాడుతూ విద్యా రంగంలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు మంచిగా విద్యను బోధిస్తున్నారని తెలిపారు. ఆదరణ సేవా సంస్థ అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ తన చిన్ననాటి మిత్రుడు డాక్టర్ నిరంజన్ తాను విద్యార్థుల విద్యాసామాగ్రి కొరకు సహాయం అడిగిన వెంటనే స్పందించి 260 మంది విద్యార్థులకు 23వేల రూపాయలు విలువ చేసే విద్యాసామాగ్రి అందజేయడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రధానోపాధ్యాయులు సుబ్బరాజు యాదవ్ మాట్లాడుతూ తాము విద్యార్థుల విద్యాసామాగ్రి కొరకు సహాయం చేయమని అడిగిన వెంటనే దాతల ద్వారా మాకు సహాయం అందించిన ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థ వారికి డాక్టర్ నిరంజన్ డాక్టర్ అర్చన లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, రాంబాబు, భానుమతి మరియు స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.








